వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 314
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
సెప్టెంబర్ 26, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



**726 కిలోల గంజాయి దహనం**

8లో..





# నయా మార్క్.. నాయిని

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నయా అభివృద్ధికి నాయిని రాజేందర్ రెడ్డి మార్క్ గా నిలుస్తున్నారు. సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రగతి ప్రదాతగా గుర్తింపుపొందుతున్నారు. నిరాడంబరతకు.. నిరంతర శ్రమకు ఆయన ప్రతీక. దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన హనుమకొండ జిల్లాలో ప్రస్తుత రాజకీయాలు ఆయన చుట్టే పరిభ్రమిస్తున్నాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో సహా ఎందరో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన ఈ ఓరుగల్లులో ప్రస్తుతం నాయిని రాజేందర్ రెడ్డి హవా కొనసాగుతోంది. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ రికార్డు సృష్టించిన రాజేందర్ రెడ్డి జిల్లా ప్రజానీకానికి బహు రూపాల్లో కనిపిస్తున్నారు. ఆరడుగుల ఆజానుబాహుడు కానప్పటికీ ప్రతిదీ అర్థవంతంగా మాట్లాడుతారు. ఏ హోదాలో పనిచేసినా సమర్థత, సమయస్ఫూర్తి, నేర్పు, ఓర్పుతో దూసుకెళ్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పార్టీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లను విమర్శిస్తే తగురీతిలో సమాధానం ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గణాంకాలతో సహా వివరిస్తూ చక్కటి వాగ్దాటితో అందరినీ ఆకట్టుకోవడంలో దిట్ట. జిల్లా పార్టీ, అధికార యంత్రాంగంపై పూర్తి పట్టును సాధించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లాలో తన మార్కును ప్రదర్శిస్తున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రత్యేక కథనం

- నిరాడంబరతకు, నిరంతర శ్రమకు ప్రతీక
- ప్రజా నేతగా సమర్థవంతమైన పాలన
- అభివృద్ధికి చిరునామాగా రాజేందర్ రెడ్డి
- సమర్థత, సమయస్ఫూర్తి, ఓర్పు ఆయన బలం

వివరాలు2లో..



## ఘనంగా కుంకుమ పూజ

హనుమకొండ బస్టాండ్ రోడ్ ఆకులవాడలో దుర్గ మాత పరపతి ఆధ్వర్యంలో దుర్గా మాత శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ఉదయం అర్చకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో మహిళలచే మంగళగౌరి వ్రతం, కుంకుమ పూజ నిర్వాహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. బాదవత్ వెంకన్న, బొడా సుమన్ ఆధ్వర్యంలో మహ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – వరంగల్ వాయిస్, హనుమకొండ

## చాకలి ఐలమ్మ జీవితం.. నేటి తరానికి స్ఫూర్తి

- నివాళులర్పించిన ప్రముఖులు
- ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు




4లో..



## మహాలక్ష్మిగా దుర్గమ్మ

### ఐదో రోజుకు చేరిన శరన్నవరాత్రోత్సవాలు


అండర్ రైల్వే గేట్ ప్రాంతం సిరంగి రాజారాం తోటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కనక దుర్గ అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదో రోజు దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఉదయం నుంచే భక్తులు అమ్మవారి సేవలో తరించారు.

– వరంగల్ వాయిస్, కరీమాబాద్

- నిరాడంబరతకు, నిరంతర శ్రమకు ప్రతీక
- ప్రజా నేతగా సమర్థవంతమైన పాలన
- అభివృద్ధికి చిరునామాగా రాజేందర్ రెడ్డి
- సమర్థత, సమయస్ఫూర్తి, ఓర్పు ఆయన బలం

హనుమకొండ జిల్లాలో నాయిని రాజేందర్ రెడ్డి మార్క్ కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటినుంచి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలకు సమయస్ఫూర్తితో పరిష్కారం మార్గం చూపిస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. పార్టీ కార్యకర్తల మీటింగ్ అయినా, అధికారులతో సమీక్ష సమావేశమైన, ఆఖరుకు అసెంబ్లీ సమావేశాలైన నాయిని మార్క్ కనిపించేలా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పార్టీలో మోనార్క్ గా మారారు.





# నయా మార్క్.. నాయిని

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

గడ్డం కేశవమూర్తి
Cell:9390101862











**అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బాలసముద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడంతో పాటు ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజవర్గం ప్రజలతో నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు సాగుతున్నారు.**

### కాళోజి కళాక్షేత్రానికి జీవం..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై నిధుల లేమి కారణంగా ఆగిపోయిన కాళోజీ కళా క్షేత్రం నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి జీవం పోశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యుద్ధప్రాతిపదికన నిధులు కేటాయించి దాన్ని పూర్తి చేయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం రూ. 85 కోట్లు మంజూరు చేసింది. ఓరుగల్లు కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింభించే ఈ కళాక్షేత్రం పూర్తి కావడంతో స్థానిక కళాకారులకు సాంస్కృతిక కార్యక్రమాలకు మెరుగైన వేదిక లభించింది. హనుమకొండ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే నాయిని చేసిన కృషికి ఇది నిదర్శనంగా నిలిచింది.

### నయీంనగర్ బ్రిడ్జికి మోక్షం..

హనుమకొండ నగరంలో అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. నయీంనగర్ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో, నూతన బ్రిడ్జి నిర్మాణం, దానికి అవసరమైన రిటర్నింగ్ వాల్ పనుల కోసం ఏకంగా రూ. 84 కోట్లు మంజూరు చేయించడంలో నాయిని కీలకంగా వ్యవహరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల. ఈ కొత్త బ్రిడ్జి నిర్మాణంతో నగరంలో ముఖ్యంగా శివారు ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. బ్రిడ్జి నిర్మాణంతో పాటు, మట్టి కోతను నివారించేందుకు అత్యవసరమైన రిటర్నింగ్ వాల్ నిర్మాణాన్ని కూడా ఈ రూ. 84 కోట్లలోనే పూర్తి చేశారు. హనుమకొండ, కరీంనగర్ ప్రధాన రహదారిలో ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో ఇతర రహదారుల మీద వాహనాల రద్దీ తగ్గింది. ప్రజల రవాణా కష్టాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంగా రాజేందర్ రెడ్డి చేపట్టి పూర్తి చేశారు.

### భద్రకాళి క్షేత్రానికి నూతన శోభ..

వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భద్రకాళి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక ఆకర్షణీయ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. మాడ వీధుల ఆధునీకరణ, అభివృద్ధి పనులకు కేటాయించిన రూ.30 కోట్ల నిధులతో ఆలయ పరిసరాల్లో సమూల మార్పులు జరుగుతున్నాయి. ఈ నిధులతో మాడ వీధులు, ఆలయ పరిసర ప్రాంతాలు మరింత సుందరంగా, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా రూపుదిద్దుకోనున్నాయి. మాడ వీధులు అభివృద్ధి చెందడంతో ఉత్సవాల సమయంలో, ఇతర రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మెరుగైన నడక మార్గాలు, విశ్రాంతి స్థలాలు, క్యూ లైన్ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఆలయ ప్రాంగణం మరింత పవిత్రంగా, భక్తి భావన ఉట్టిపడేలా మారేందుకు ఈ నిధులు దోహదపడతాయని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

### విద్యా రంగానికి భారీ నిధులు..

హనుమకొండ నియోజకవర్గంలో కీలకమైన ప్రాజెక్టులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడంతో ఈ ప్రాంతంలో అభివృద్ధికి మార్గం సుగమమైంది. విద్య రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి భారీగా నిధులు కేటాంచారు. భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో హనుమకొండలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఏకంగా రూ. 200 కోట్ల నిధులను ఎమ్మెల్యే నాయిని తీసుకొచ్చారు. ఈ పాఠశాల అత్యాధునిక సౌకర్యాలతో, సమగ్ర విద్యను అందించే కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. ఈ నిధుల ద్వారా నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమై, విద్యారంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది.

### పశ్చిమకు మహర్దశ..

నగరంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యా సంస్థలు, ఆలయ ప్రాంగణాల అభివృద్ధికి ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. అదనంగా, బాలసముద్రం నుంచి డీసీసీ భవన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు కేటాయించారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.28 కోట్లు మంజూరు చేయించారు. దీనివల్ల వేలాది మంది విద్యార్థులకు మెరుగైన అభ్యసన వాతావరణాన్ని అందిస్తుంది. గోకుల్‌నగర్ జంక్షన్ నుంచి కేయూసీ నాలా వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.6 కోట్లు కేటాయించారు. బాలసముద్రంలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టులతో హనుమకొండ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానిక నాయకులు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కృషిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

### గ్రేటర్ వరంగల్‌కు వేల కోట్ల 'వరం'..

గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నిధులను విడుదల చేసింది. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, విమానాశ్రయం భూసేకరణ, టెక్స్‌టైల్ పార్క్ వంటి కీలక మౌలిక వసతుల కోసం మొత్తం రూ.5,000 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. దీంతో వరంగల్ మహానగర రూపురేఖలు సమూలంగా మారనున్నాయి. నగరంలో పారిశుధ్యం, పరిశ్రమలు, రవాణా రంగాలకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. అంతర్గత రవాణాను మెరుగుపరచడానికి ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు రూ. 80 కోట్లు కేటాయించగా, పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు ఫోర్ లైన్ల రోడ్డు విస్తరణ పనులకు రూ. 65 కోట్లు విడుదలయ్యాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలను మెరుగ్గా నిర్వహించేందుకు నూతన భవన నిర్మాణం కోసం రూ. 32.50 కోట్లు కేటాయించడం జరిగింది. వరంగల్ మహా నగర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.4,170 కోట్లు, మమునూరు విమానాశ్రయం భూసేకరణ రూ.205 కోట్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధి రూ.187 కోట్లు, మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధి పనులు రూ.160.92 కోట్లు కేటాయించడంలో నాయిని రాజేందర్ రెడ్డి కృషి ఎనలేనిది.

### అభివృద్ధికి భారీగా నిధులు..

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో రవాణా వ్యవస్థను సమూలంగా మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను కేటాయించింది. రోడ్లు, వంతెనల నిర్మాణం, ముఖ్యంగా వర్షాల వల్ల దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మత్తుల కోసం మొత్తం రూ.341 కోట్లకు పైగా నిధులు విడుదలయ్యాయి. ఈ కేటాయింపుల వల్ల నగరంలోని రవాణా రంగం కొత్త పుంతలు తొక్కనున్నది. అకాల వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. వర్షాల వల్ల దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మత్తులకు అత్యవసరంగా రూ.50 కోట్లు మంజూరయ్యాయి. పట్టణ సౌందర్యాన్ని పెంచుతూ, అంతర్గత రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పనుల కోసం స్మార్ట్ సిటీ నిధుల నుంచి రూ. 60 కోట్లు కేటాయించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భారీగా నిధులు కేటాయించారు.

### కాజీపేట బ్రిడ్జి, రోడ్డు అభివృద్ధి..

గత దశాబ్ద కాలంగా అసంపూర్తిగా ఉన్న ఖాజీపేట బ్రిడ్జి నిర్మాణ పనుల పూర్తికి రూ. 76 కోట్లు, కేయూసీ నుంచి ములుగు రోడ్డు వరకు రోడ్ల అభివృద్ధి రూ. 70 కోట్లు, మొత్తం రెండు పనుల కోసం కలిపి మొత్తం రూ.146 కోట్లు కేటాయించారు. ఈ బృహత్తర ప్రాజెక్టుల పూర్తితో నగరంలో రవాణా కష్టాలు తీరనున్నాయి. రోడ్లు భవనాల శాఖ నిధులతో ఖాజీపేట నుంచి ములుగు రోడ్డు వరకు రోడ్ల అభివృద్ధికి రూ.70 కోట్లు కేటాయించబడ్డాయి. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి నగరంలో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు మంజూరయ్యాయి. ఈ భారీ నిధుల కేటాయింపుతో వరంగల్ మహానగరంలో రవాణా నెట్‌వర్క్ బలోపేతమవుతుంది.ప్రజలకు మెరుగైన ప్రయాణం అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరంతరంగా శ్రమిస్తున్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

◆ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత కేసీఆర్ ప్రభుత్వంలో 'రాజు'గా బ్రతికిన రైతు ఇప్పుడు 'రాక్షసుడి' దయకు వదిలేయబడ్డాడని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా, ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడటం ఖాయమని స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో A4 ముద్దాయి జెరూసలేం మత్తయ్య చేసిన సంచలన వ్యాఖ్యలు చాలా పెద్ద కుట్రను బయటపెడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ పార్టీని కూల్చడానికి కాంగ్రెస్, టీడీపీ పార్టీలు కలిసి పన్నిన దుర్మార్గపు పథకాలు ఇప్పుడు మళ్లీ వెలుగులోకి వచ్చాయని ఆరోపించారు. ఇన్ని రోజులు ఈ విషయంపై మాట్లాడని మత్తయ్య నిన్నటి ప్రెస్ మీట్ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. మత్తయ్య చెప్పినట్టుగానే, టీడీపీ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నించగా, కాంగ్రెస్ పార్టీ పరోక్షంగా ఈ కుట్రకు సహకరించిందని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు బల్లగుద్ది చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు రాజుల్లా బ్రతికారని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రైతుల పట్ల రాక్షసుడిలా మారిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని, వారి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి వై. కుమార్ గౌడ్, మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, జిల్లా నాయకులు మట్లపల్లి సునీత, రాధాకృష్ణ, తిప్పారపు రమ్య, గవాని నాగేశ్వరరావు, వంగ శ్రీనివాస్ గౌడ్, గోపాల్ నాయక్, కవాటి యాదగిరి, బి. పరుశురాములు గౌడ్, ముప్పిడి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలే లక్ష్యం




◆ ధర్మకంచ జీజేసీలో మెగా పేరెంట్స్ మీటింగ్

వరంగల్ వాయిస్, జనగామ : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు, ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. 'ఉత్తమ ఫలితాలు సాధించడమే ముఖ్య లక్ష్యం'గా ఈ సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి, తెలంగాణ ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి వరంగల్ జిల్లా అబ్జర్వర్ కంజర్ల వసుంధర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాయింట్ సెక్రటరీ కంజర్ల వసుంధర మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈ పేరెంట్స్ సమావేశం పారదర్శకంగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధి కోసం బోర్డు కమిషనర్ నిధులు మంజూరు చేశారని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థి అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న వివిధ కార్యక్రమాలలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం, ప్రోత్సాహం ఉండేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు హాజరు శాతాన్ని పెంచాలని కోరారు. క్రీడా, సాంస్కృతిక రంగాలలోనూ విద్యార్థులు రాణించాలని, అదే సమయంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్టాఫ్ సెక్రటరీ యెలా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు అందజేసి ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్, సీనియర్ లెక్చరర్స్ వేముల శేఖర్, మహమ్మద్ అఫ్జాల్, స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, రజిత, ఆఫీస్ బాధ్యులు విష్ణు, స్కాలర్‌షిప్ ఇంచార్జి ముక్తాదిర్, గ్రూప్ ఇంచార్జి అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ లలిత త్రిపుర సుందరిగా అమ్మవారు

● అన్నప్రసాద వితరణను ప్రారంభించిన సీఐ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయాల్లో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదో రోజు వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా అమ్మవారు భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. లలిత త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) క్రాంతి కుమార్ ప్రారంభించారు. అన్నప్రసాద వితరణకు దాతలుగా బండి శరణ్య–రాజేందర్ దంపతులు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను, మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, సత్యం, భరత్, చరణ్, శివ, రజనీకాంత్, అశోక్, మనోహర్ పాల్గొన్నారు.

# పండుగ పూట పస్తులా ?

◆ జీపీ కార్మికులకు మూడు నెలల జీతాల బకాయి




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సద్దుల బతుకమ్మ పండుగకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ, అదే సమయంలో గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం మూడు నెలల వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. వేతనాలు చెల్లించకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికులు బతుకమ్మ ఆటపాటలతో వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గత మూడు నెలల నుంచి వేతనాలు అందకపోవడంతో ప్రజలకు అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సమయంలో కూడా గ్రామపంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బకాయి వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరకపోతే, కార్మికులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గబ్బెట యాకయ్య, ప్రధాన కార్యదర్శి పల్లె రామన్నతో పాటు బండ సాంబయ్య, రమేష్, పురుషోత్తం, కోమల, కవిత, పోలమ్మ, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# యువ వైద్య విద్యార్థిని యువాంజలికి సన్మానం



**వరంగల్ వాయిస్, దామెర :** దామెర గ్రామానికి చెందిన దౌడు కొమరయ్య, మనమ్మ దంపతుల కుమార్తె యువాంజలి వనపర్తి ఎంబీబీఎస్ కళాశాలలో వైద్య విద్య సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను దామెర మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువాతో యువాంజలిని సత్కరించిన అనంతరం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ, "కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు. వాంజలి విజయం నేటి యువతకు ఒక గొప్ప పాఠం" అని కొనియాడారు. ఆమె సాధించిన ఈ విజయం దామెర గ్రామ గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. యువాంజలి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, పసరుగొండ గ్రామ మాజీ సర్పంచ్ మంద రమేష్, వీసం రమణారెడ్డి, గంకిడి బుచ్చిరెడ్డి, వేల్పుల సుధాకర్, సింగవేన రవీందర్ యాదవ్, సండేసారీ సంతోష్, ఎక్కాలదేవి రమేష్, బత్తుల సుమంత్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పులిపాటి సోమలింగం మాతృమూర్తి పులిపాటి సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజ్, మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్.కె. అంకుష్, పులి వెంకన్న, పయ్యావుల రామ్మూర్తి, పులి సోమన్న, పందుల విజయ్, పులి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డివిజన్ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ అధ్యక్షుడు ఇదునూరి ప్రసాద్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఇదునూరి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్నే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. 2023లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఇంతవరకు పంపిణీ చేయకుండా నిరుపేదల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నిరుపేదలను గుర్తించి, నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను అతి తొందరలోనే వారికి పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీపీఎం పార్టీ నాయకులు యాకూబ్, అశోక్, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

**దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక సాధారణ మహిళ కాదని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మరియు వీరనారి అని కొనియాడారు. బహుజన పోరుబిడ్డ: నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, బహుజన పోరుబిడ్డ అని, ఆమె ఓరుగల్లు పోరుబిడ్డగా ఖ్యాతిగాంచారని పేర్కొన్నారు. "దున్నేవాడికి భూమి దక్కాలి, పండించేవాడికే పంట దక్కాలి" అనే మహోన్నత ఆశయం కోసం పోరాడిన ఉద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఉద్యమానికి ఆమె స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని, ఆమె ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాట పటిమ ధీరత్వానికి ప్రతీక అని, ఆమె ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రజక సంఘాల కో-కన్వీనర్, నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చంద్రమౌళి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి, నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం మరియు ఆమె త్యాగం చిరస్మరణీయం అని కొనియాడారు. తెలంగాణ నేల పోరాట పటిమకు ఆమె ఒక చిహ్నంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గ్రామ అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, సారయ్య, సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మహలాల్ రావుతో పాటు రజక సంఘం నాయకులు రవి, చంద్రమౌళి, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్, సమ్మయ్య, సంపత్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ ధృవతార చిట్యాల ఐలమ్మ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం విప్లవ ధృవతారగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ కెవిల్ మహేంద్ర నగర్‌లో జరిగిన వేడుకల్లో వెంకట్రాములు ముఖ్య అతిథిగా పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెగించి కొట్లాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి, సహాయ కార్యదర్శి జన్ను రవి, ఎండి కాశీం, అక్బర్, మహేష్, హైదర్, హైముద్ పాషా, స్వరూప, సంధ్య, సర్దార్ బి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తి

**● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, కాయంపేట:** తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మేయర్ చాహత్ బాజ్ పాయ్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కుమార్ యాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఐలమ్మ అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ పోరాట మాతృమూర్తి ఐలమ్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రైతాంగ పోరాటానికి మాతృమూర్తి వీరనారి చాకలి ఐలమ్మ అని రజక వృత్తిదారుల సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి అన్నారు. ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా, న్యూ శాయంపేట 31వ డివిజన్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ, 1946 నుండి 1951 వరకు జరిగిన పోరాటంలో ఐలమ్మ సింహంలా గర్జించి, చిరుతపులిలా చిందులు వేసిన తల్లి అని కొనియాడారు. ఆమె చరిత్రను స్మరించుకొని, ఆమె ఆశయాలను నెరవేర్చడానికి రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా రజక వృత్తిదారుల సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో వృత్తిని కోల్పోయి, హనుమకొండ-వరంగల్ నగరాలకు వలస వచ్చిన కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన పలు కీలక డిమాండ్లు చేశారు. సామాజికంగా తమ ఆడబిడ్డలను హేళన చేస్తూ మాట్లాడే పరిస్థితి కనిపిస్తోందని, కావున రజకులకు సామాజిక భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెల్లి మానస, రాయరాకుల సవిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**◆ ములుగు కలెక్టర్ దివాకర టీఎస్**



**వరంగల్ వాయిస్, ములుగు:** వీరనారి చాకలి ఐలమ్మ ఒక గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కలెక్టర్ దివాకర టీఎస్ సంఘ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. భూ హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా పోరాటయోధురాలుగా ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆమె పోరాటం సామాజిక సమానత్వానికి, మహిళా సాధికారతకు నాంది పలికిందని, ఈ తరం యువత ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదని, సామాజిక చైతన్యానికి మార్గదర్శి అని కొనియాడారు. ఆమెను స్మరించుకోవడం ద్వారా కొత్త తరాలు సమాజ నిర్మాణానికి దిశా నిర్దేశం పొందుతాయని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆమె త్యాగాలను కొత్త తరాలకు తెలియజేయడం జరుగుతోందని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం తమకు సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం. సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, మహిళా అధ్యక్షురాలు, ఇతర నాయకులు, బీసీ వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు. ఆమె పోరాటం బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గదర్శకమైందని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమం అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, అధికార ప్రతినిధి చిందం రవి, నాయకులు దుబాయ్ కృష్ణమూర్తి, వరదరాజు, మారపల్లి కటయ్య, చింతలరై పాల్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**వరంగల్ వాయిస్, దామెర:** ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ యూనిట్ వన్, టూ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా వలంటీర్లకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. దామెరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ అధ్యక్షతన ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఐ కొంక అశోక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సైతం సైబర్ మోసాలపై సమాజంలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం చేసుకోవాలని ఆయన వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మల్లాడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు




పెంపొందుతాయని తెలిపారు. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతలను నివారించడానికి యువత ముందుకు వచ్చి చైతన్యం కల్పించాలని ఆయన సూచించారు. యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్ ఏడు రోజుల శిబిరంలో చేపట్టిన కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు హింగే బాబురావు, పులసాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదిరం పోచయ్య, పోషిని మహేందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 'ఓటు చోరీ'పై యూత్ కాంగ్రెస్ అవగాహన



**వరంగల్ వాయిస్, పరకాల :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు, బీజేపీ–ఈసీ (ఎన్నికల సంఘం) కుమ్మకుతో జరుగుతున్నాయంటూ ఆరోపిస్తున్న 'ఓటు చోరీ'పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు యూత్ కాంగ్రెస్ నేతలు పరకాలలో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు పరకాల మున్సిపల్ పరిధిలోని 56వ బూత్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓటు చోరీ ఆరోపణల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు జెమిని కోమల, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు అనంతరావు, రమేష్, సంపత్, దశకోటి, కవిత, కిషోర్, విజయ ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు.

# అసత్య ప్రచారాలు నమ్మవద్దు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని కొన్ని ప్రాంతాల్లో చెరువులు తెగిపోయాయని జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఇరిగేషన్ డివిజన్ నంబర్–1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఎన్‌సీ) బసవ ప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని చెరువులు అన్నీ సురక్షితంగా ఉన్నాయని ఆయన భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జిల్లా పరిధిలోని ఏ చెరువుకు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని బసవ ప్రసాద్ తెలియజేశారు. ఈ వదంతులు ప్రజల్లో అనవసర ఆందోళన కలిగిస్తున్నాయని, వాటిని నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సంబంధిత ప్రాంతాల్లో డీఈఈలు, ఏఈఈలు, లష్కర్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తమ పరిధిలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారుల నుంచి అందే అధికారిక సమాచారం తప్ప, వేరే వదంతులను నమ్మవద్దని బసవ ప్రసాద్ కోరారు. వర్షాలు లేదా ఇతర పరిస్థితులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే, అధికారులు ప్రజలకు నేరుగా తెలియజేస్తారని ఆయన హామీ ఇచ్చారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 11 మంది వ్యక్తులను శుక్రవారం కోర్టులో హాజరుపరచగా, వారిలో ముగ్గురికి జైలు శిక్ష, మిగతా వారికి జరిమానా విధిస్తూ గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం తీర్పు చెప్పారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ శ్రీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు ఈ తనిఖీలను నిర్వహించారు. జైలు శిక్ష పడిన ఈ ముగ్గురిని హుజూరాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 8 మంది వ్యక్తులకు కోర్టు రూ.10,700 జరిమానా విధించింది. అంతేకాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులను కోర్టులో హాజరుపరచగా, వారికి రూ.3,500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కే.సుజాత తెలిపారు.

# కళ్యాణికి కేయూ ఉద్యోగ సంఘాల సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) దూర విద్యా కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించిన దండ పంతుల కళ్యాణికి శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందుతున్న కళ్యాణిని నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (ఎన్జీవో), నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం మరియు దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం నాయకులు సన్మానించారు. ఎన్జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బూర నవీన్ కుమార్, వల్లాల తిరుపతి మాట్లాడుతూ, దూరవిద్య కేంద్రం స్థాపించినప్పటి నుంచి కళ్యాణి అలుపెరుగని సేవలు అందించి సంస్థ మనుగడకు పాటుపడ్డారని కొనియాడారు. ఈ సందర్భంగా కళ్యాణి తన తోటి ఉద్యోగులతో పంచుకున్న జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఉద్యోగులు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడుతున్నప్పటికీ, వారికి తగిన ఫలితం అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన వారికి రావలసిన రెమ్యునరేషన్లు సరిగా రావడం లేదని ఎన్జీవో సంఘం నాయకులు పేర్కొన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగుల నాయకులు తిరుమల్ సింగ్, వలి పాషా మాట్లాడుతూ, ఉద్యోగులకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, పదోన్నతులు కల్పించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. పై అధికారులు సమాన పనికి సమాన వేతనం అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్తు గురించి ఆలోచించి, వారికి రావలసిన రెమ్యునరేషన్లను తక్షణమే వర్తింపజేయాలని, ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు సతీష్, దామోదర్, ప్రభాకర్, యూనస్, ఆకునూరి సుదయ్య, గౌస్ పాషా, స్వరూప, సంగీత, వైశాలిని రెడ్డి, నర్మద, సల్మా, రాము, కొమరమ్మ, రమేష్ పాల్గొన్నారు.

# రమకు ఫార్మసీ విభాగంలో డాక్టరేట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగ పరిశోధకురాలు రమ ఎం.కు డాక్టరేట్ లభించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. డాక్టర్ రమ "స్టడీస్ ఆన్ న్యూరోప్రొటెక్టివ్ ఎఫెక్ట్ ఆఫ్ సమ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్ యానిమల్ మోడల్స్ (Studies on neuroprotective effect of some Indian medicinal plants in animal models)" అనే అంశంపై తమ పరిశోధనను పూర్తి చేశారు. ఆమె కేయూ ఫార్మసీ విభాగ ఆచార్యులు, ఆచార్య వై. నరసింహారెడ్డి పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు. హనుమకొండకు చెందిన డాక్టర్ రమ ఎం. ప్రస్తుతం హనుమకొండలోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రమ ఎం.ను అభినందించారు.

# వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మాజీ కౌన్సిలర్ సంపత్ కుమార్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పరిస్థితిని సమీక్షిస్తూ ఆయన ఒకటో వార్డులోని పలు కాలనీల్లో పర్యటించారు. మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ శుక్రవారం ఉదయం ఒకటో వార్డులోని ఎస్సీ కొత్త కాలనీ, రజక, ముస్లిం, వారాల వాడలలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు, చెత్త, వాటర్ బాటిళ్లు అడ్డువచ్చి ఆగిపోయిన డ్రైనేజీలను తక్షణమే తీయించాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను కోరారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూసుకోవాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. రానున్న రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వార్డు ప్రజలకు ఆయన పలు భద్రతా సూచనలు చేశారు. వర్షాల కారణంగా అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

# హత్య కేసులో భార్యకు రిమాండ్

## నాన్-బెయిల్ వారెంట్ల అమలు

**వరంగల్ వాయిస్, శాయంపేట :** కోర్టు విచారణకు సరిగా హాజరు కానందున జారీ అయిన నాన్–బెయిల్ వారెంట్ అమలులో భాగంగా, 2020 భర్త హత్య కేసులో నిందితురాలు రేణుకుంట్ల రజితను శాయంపేట పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పరకాల కోర్టు ఆమెకు 13 రోజుల రిమాండ్ విధించింది. కాట్రపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల రజిత తన భర్త హత్య కేసులో నిందితురాలుగా ఉన్నారు. అయితే, కోర్టు వాయిదాలకు ఆమె సరిగా హాజరు కాకపోవడంతో న్యాయస్థానం నాన్–బెయిల్ వారెంట్ జారీ చేసింది. శాయంపేట ఎస్సై జె. పరమేశ్వర్ శుక్రవారం నాన్–బెయిల్ వారెంట్‌ను అమలు చేసి రజితను పరకాల కోర్టులో ప్రవేశ పెట్టారు. పరకాల ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సాయి శరత్ ఆమెకు 13 రోజుల రిమాండ్ విధించగా, రజితను నర్సంపేట సబ్ జైలుకు తరలించారు. ఇదే సందర్భంగా 2017లో పెద్దకోడేపాక గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధుడు మంద చిన్నయ్య (గుడుంబా కేసులో నిందితుడు) కూడా కోర్టుకు సరిగా హాజరు కానందున అతనిపై నాన్–బెయిల్ వారెంట్ జారీ అయ్యింది. పోలీసులు చిన్నయ్యను పరకాల జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, మేజిస్ట్రేట్ మానవతా దృక్పథంతో అతని వారెంట్‌ను రీకాల్ చేశారు. కోర్టు ఉత్తర్వులను గౌరవించి, విచారణకు సహకరించాలని ఎస్సై పరమేశ్వర్ ప్రజలకు సూచించారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ




**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ సముద్రాల సురేష్ మాతృమూర్తి సముద్రాల సుగుణ కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లెతాకుల సంజీవరెడ్డి పరామర్శించారు. ఆయన సుగుణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుగుణ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే సంజీవరెడ్డి ఆమె నివాసానికి చేరుకున్నారు. సురేష్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతికి గల కారణాలను సురేష్‌ను అడిగి తెలుసుకున్న సంజీవరెడ్డి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల రైతు కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు




**వరంగల్ వాయిస్, చిట్యాల :** చింతలపల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ దుర్గ భవాని మాత శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు, శుక్రవారం సందర్భంగా అమ్మవారు త్రిమూర్తి స్వరూపిణి అయిన శ్రీ మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలని ఈ శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ పురోహితులు రాకేష్ చార్యులు తెలిపారు. చిట్యాల, చింతలపల్లి శ్రీ ప్రసన్నాంజనేయులు స్వామి దేవాలయంలో మహాలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆశీస్సులు పొందుతున్నారని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ మహాలక్ష్మి దేవికి అభిషేకం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఐదో రోజు, శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీ మహాలక్ష్మి దేవి పంచలోహ విగ్రహానికి 108 కలశాలతో అభిషేకాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక అభిషేక కార్యక్రమం జరిగింది. భక్తులు భక్తిపారవశ్యంతో వీక్షించిన ఈ అభిషేకంలో భాగంగా, అమ్మవారి పంచలోహ విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, పంచదార, పంచామృతాలతో పాటు పసుపు, కుంకుమలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి, గ్రామ పెద్ద జిన్నా ప్రతాప్ సేనారెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, కర్రు రాజేష్ రెడ్డి, బాసని సుబ్రహ్మణ్యం, నాగభూషణంతో పాటు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులందరూ అమ్మవారి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి శ్రీ మహాలక్ష్మిగా దర్శనం



**వరంగల్ వాయిస్, జనగామ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జనగామ బాలాజీ నగర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం ఐదవ రోజు, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని నయనానందకరంగా అలంకరించిన అమ్మవారు, 'శ్రీ మహాలక్ష్మి' రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి దేవి అలంకారం అన్ని రకాల సంపదలు, శుభాలు చేకూరుస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ నమ్మకంతోనే రాత్రిపూట మహాలక్ష్మిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే అమ్మవారి అలంకారాన్ని డబ్బు నాణేలతో అలంకరించారు. అష్టలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి, 'కరుణించవమ్మా' అంటూ భక్తితో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్, భక్త బృందం నాయకులు దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి, మినులాపురం శోభా, బండ భాగ్యలక్ష్మి, సాహితీ, మోటె రేణుక, ఆలేటి పద్మ, ఐత రమాదేవి, బండోజు సరళ, కొలనుపాక సునీతతో పాటు మౌనిక, రజని, భార్గవి, జ్ఞానమ్మ, కెమెడీ రాజశేఖర్ పాల్గొన్నారు.

# దీపావళికి ఉర్సు గుట్ట వద్ద నరకాసుర వధ

◆ మంత్రి కొండా సురేఖ సహకారం కోరతాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద అక్టోబరు 19న జరిగే నరకాసుర వధ ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు సహకారం తీసుకుంటామని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి తెలిపారు. శుక్రవారం జరిగిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. గత 23 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ప్రజలు భక్తిభావంతో పాల్గొంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఈసారి ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కమిటీ కోరనుంది. ఈ మేరకు వారు త్వరలో మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, సీపీ సన్ ప్రీత్ సింగ్, మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లకు వినతిపత్రం సమర్పిస్తామని మరుపల్ల రవి తెలిపారు. గత సంవత్సరంలో ఉత్సవాలు లోటు బడ్జెట్‌తో నిర్వహించినందున, ఈ సంవత్సరం ఉత్సవాలకు అయ్యే ఖర్చుల కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని అధ్యక్షులు మరుపల్ల రవి విజ్ఞప్తి చేశారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు అకాల మరణం పట్ల కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఆయన సేవలను గుర్తు చేసుకుని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి, దూడే బాలమురెల్లి, కోశాధికారి మరుపల్ల గౌతం, ఉప కోశాధికారి కోరె సాంబమూర్తి, సహాయ కార్యదర్శులు వనం కుమార్, ఆవు నూరి రామన్న, శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి తవటం నరసింహ, ఆర్గనైజర్ ఆవు నూరి ఐలేశం, కార్యవర్గ సభ్యులు మరుపల శివ గౌడ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష తులసి దళార్చన

## హాజరైన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన దుర్గామాతకు శుక్రవారం రోజున అత్యంత వైభవంగా లక్ష తులసి దళాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ విశేష పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. వేయి స్తంభాల గుడి ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో నాయకులు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష తులసి దళాలను సమర్పించి అర్చన చేశారు. ఈ ప్రత్యేక అర్చనను తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంతకుముందు, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు చారిత్రక వరంగల్ భద్రకాళి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయాల్లో భక్తి వాతావరణం మరింత పెరిగింది.

# ధీరత్వానికి నివాళులు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ ఆఫీస్‌లో జిల్లా సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ, వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను కొనియాడారు. దొరల పెత్తన్నాన్ని ఎదిరించి, తెలంగాణ సాయుధ పోరాటంలో తన సత్తాను చూపించిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు.అణచివేసే అహంకారపు కోరలను చీల్చేసి, "మీ దొరోడు ఏం చేస్తాడు రా" అంటూ ధైర్యంతో దౌర్జన్యాన్ని అడ్డుకుని, దొరల పాలనకు వ్యతిరేకంగా నిలిచారు. తన కష్టం తనది కాకుండా పోతే కొడవలిలా ఎదురు తిరిగి, భూమి కోసం, భుక్తి కోసం, తన పంట కోసం యుద్ధం చేసిన ధైర్యశాలి. జమీందారు గుండాలను ఎదిరించి, హక్కుల పోరాటం కొరకు పాఠాలు నేర్పిన వీరవనిత ఆమె అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల భిక్షపతి, కర్రే లక్ష్మణ్, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి చిరంజీవి, దొమ్మటి ప్రవీణ్ కుమార్, గండికోట రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహానామ గోవిందు నియామకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** నగరానికి చెందిన మహానామ గోవిందు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ అధికారికంగా ప్రకటించారు. మహానామ గోవిందు తన నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్‌తో పాటు, పీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కో-కన్వీనర్ నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే ప్రతి కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తానని గోవిందు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పండుగ అడ్వాన్స్ ఇవ్వండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దసరా పండుగ సందర్భంగా ఎన్ హెచ్ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని ఏఐటీయూసీవరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన డీఎంహెచ్ఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్షల రూపాయల జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు, ఎన్హెచ్ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసం రూ. 20 వేల దసరా పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికి రూ. 50 వేలు చెల్లించాలని కూడా కోరుతున్నామని స్పష్టం చేశారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులని విస్మరించడం తగదని, వారికి కూడా పండుగ ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని హితవు పలికారు.ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ పటేల్, జిల్లా అధ్యక్షులు జన్ను కోర్నల్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ పోలిశెట్టి.. అనగనగా ఒకరాజు






నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ–మ్ షేర్ చేసింది. నటీ–నటు–లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు–గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ–మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ –టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ–జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు–కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ –టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ–జర్ నిలిచింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ–జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.

## తొలిరోజు కలెక్షన్స్ 154 కోట్లు



సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.

### ఓజి విజయం .. సుజిత్ త్యాగాలకు నిదర్శనం

'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు–కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.





## మదరాసి

అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ–అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ–వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది.

**ఓటీటీలోకి..**

## హృదయపూర్వం

విలక్షణ పాత్రలతో మెప్పించే మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం'. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు– వసూలుచేసిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సందీప్ బాలకృష్ణన్ (మోహన్‌లాల్)కు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆర్మీ కర్నల్ రవిచంద్రన్ గుండెను వైద్యులు అమరుస్తారు. అతడి ఆరోగ్యం కుదుటపడేవరకూ సహాయం చేయడానికి తోడుగా జెర్రీ (సంగీత్ ప్రతాప్)ను ఆస్పత్రి నియమిస్తుంది. సందీప్ తాను నడుపుతున్న క్లౌడ్ కిచెన్ వ్యవహారాలు చూసుకుంటూ ఉండగా, కర్నల్ రవిచంద్రన్ కుమార్తె హరిత (మాళవిక మోహనన్) అతడి దగ్గరకు వస్తుంది. తనకు నిశ్చితార్థం కుదిరిందని, ఆ వేడుకకు రావాలని కోరుతుంది. తొలుత రానని చెప్పినా, ఆ తర్వాత జెర్రీతో కలిసి సందీప్ పుణె వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హరిత నిశ్చితార్థం ఆగిపోవడానికి కారణం ఎవరు? కర్నల్ రవి భార్య, కుమార్తె హరిత.. సందీప్‌పై చూపిన ప్రేమ, ఆప్యాయత ఎలాంటి పరిస్థితులకు దారితీసింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి మరణించిన వేరొకరి అవయవాలను అమర్చడం ఒకరకంగా ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చినట్లే. ఈ నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో కథలు వచ్చాయి. 'హృదయపూర్వం' కూడా ఈతరహా నేపథ్యమే అయినా, దర్శకుడు సత్యన్ అంతికాడ్ దీనిని ఒక అందమైన ప్రయాణంలా తీర్చిదిద్ది ప్రేక్షకులను మెప్పించారు. అందుకే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ హిట్ అందుకుంది. కర్నల్ రవిచంద్రన్ గుండెను సందీప్‌కు అమర్చడంతోనే నేరుగా కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత నెమ్మదిగా సందీప్ నేపథ్యం, అతడి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించాడు.



# లలిత త్రిపుర సుందరిగా భద్రకాళి

**□ ఎమ్మెల్యే నాయిని దంపతుల ప్రత్యేక పూజలు □ తరలి వస్తున్న భక్తులు**



**వరంగల్వాయిస్, వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అనంతరం అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవ జరిపించారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయని, శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారు యోగసిద్ధి ప్రసాధిస్తారని ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రామల సునీత, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## శంకరమఠంలో రుద్ర హోమం..

వరంగల్ శ్రీ శృంగేరి శంకరమఠంలో జరుగుతున్న శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఐదో రోజు శుక్రవారం రుద్ర హోమం నిర్వహించారు. ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి, అర్చకులు చంద్రశేఖర శర్మ , బలరాం మిశ్రాలు గోపూజ, సంకల్పం, గణపతి పూజ అనంతరం విశేష అలంకరణలోని విషాద అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతులు అనంతరం శ్రీ శారదా అమ్మవారిని భక్తులు దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితారణ జరిపించారు. సాయంత్రం పెరుమాండ్ల బాబు–శశిరేఖ దంపతుల ఆధ్వర్యంలో సుహాసినిలు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి ఉమ్మడి లక్ష్మణాచారి విశ్వబృందం ఆలపించిన భక్తి సంగీతం భక్తులను అలరించింది. శ్రీ శంకర సేవా సమితి సభ్యులు భక్తులకు విశేష సేవలు అందించారు.





# బాలల సంరక్షణకు కృషి చేయాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాల (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్) ను శుక్రవారం జిల్లా ఇనిస్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ ఎం.వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. రెవెన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని సూచించారు. డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత ఆధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో–ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఇంచార్జి డీసీపీఓ ఎస్.ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక, శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం కృష్ణ కళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా తోట సోని ఎంపిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రూప్–1లో ర్యాంక్ సాధించిన తోట సోని అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. హనుమకొండ టైలర్స్ స్ట్రీట్ కు చెందిన తోట దామోదర్–జ్యోతి దంపతుల కుమార్తె తోట సోని హైదరాబాద్ లోని శిల్పారామంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోనున్నారు. తల్లి తండ్రుల ప్రోద్బలంతో ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి సివిల్స్ తో పాటు టీజీపీఎస్సీ గ్రూప్ కు ప్రిపేర్ అయ్యారు. ఈ క్రమంలో గ్రూప్–4 లో ఎంపికై ప్రస్తుతం ఎంపీజే శాయంపేటలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తున్నారు. అలాగే గ్రూప్–2లో కూడా ఉద్యోగానికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరిగింది. ప్రస్తుతం గ్రూప్–1 లో ఎంపికైంది. కాగా గ్రూప్–1 అఫీసర్ గా ఎంపికైన తోట సోనిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తోట సోని మాట్లాడుతూ భవిష్యత్తులో యూపీఎస్సీ ద్వారా ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యం అని తెలిపారు.

# 726 కిలోల గంజాయి దహనం

**వరంగల్ వాయిస్, క్రైం :** హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు రూ.3.63 కోట్ల విలువ కలిగిన 726 కిలోల ఎండు గంజాయిని హనుమకొండ జిల్లా, అంమవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద ఇన్సినరేషన్ పద్ధతిలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ సంక్వార్, అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్.రవి, ఏసీపీ సీసీఆర్బీ, వరంగల్ పి.డేవిడ్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గాలి వినోద్‌కు ఘన సన్మానం

- ఉదయంమిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు
- పాల్గొన్న జర్నలిస్టులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన పూర్వ పాత్రికేయులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ను హనుమకొండ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్, ఉదయం మిత్ర మండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, అతిథిగా సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ పేద కుటుంబంలో పుట్టి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగాడన్నారు. ఉదయం దినపత్రిక తొలినాళ్లలో కరీమాబాద్ విలేకరిగా నిజాయితీగా పని చేశాడన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ముఖ్యఅతిథి వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ బడుగు, బలహీన వర్గాలకు మార్గదర్శిగా నిలవాలని కోరారు. నిస్వార్ధంగా సేవలందించాలన్నారు. అతిథి కన్నా పరశురాములు మాట్లాడుతూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలబడాలన్నారు. ఆయనలోని ప్రతిభను 30 సంవత్సరాల క్రితమే గుర్తించి ఆయన అభివృద్ధికి సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణారెడ్డి బాటలు వేశాడన్నారు. ఉదయం మిత్రమండలి పక్షాన ఆయనకు అభినందనలు తెలియజేశారు. సన్మాన గ్రహీత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉదయం పాత్రికేయుడిగా గడిచిన అనుభవంతో తాను ప్రభుత్వ ఉద్యోగం పొంది అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో ప్రొఫెసర్ పదవిని చేపట్టానన్నారు. ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో జరిగిన సెమినార్ లో పాల్గొని అనుభవం గడించాక, ఆ పదవికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయ క్షేత్రంలో ప్రవేశించానన్నారు. తాను ఎవరి మీద ఆధారపడక సొంతగా ఎదగాలనే సంకల్పం తో , అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే దృఢ నిశ్చయంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించానన్నారు. ప్రజలను చైతన్య వంతులుగా మార్చేందుకు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు వేణుమాధవ్, ఉదయం పూర్వపాత్రికేయులు పి.వెంకటేశ్వర్ రావు, రౌతు రమేష్, రామారావు, శ్రీధర్, సదానందంలతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com